# పందెం

**— పాలడుగు వెంకటేశ్వరరావు**

> **నవ్వకేంచెయ్యనూ? పుట్టుగ్రుడ్డివాడయి, ఆ గుడ్డికళ్ళని కళ్ళజోడుతో దాచుకుంటున్న రా కుర్రాడు సత్యం బావమరిదికి ఎంతో దుర్మార్గాన్ని ఆపాదించిన నీ చమత్కారానికి నవ్వకుండా ఎలావుండనూ? దుర్మార్గం అతన్దిగాదు నీదే. అందుకే ఆడదాన్ని కట్టుబాటులో వుంచమన్నారు**

"అదుగో! చూసారా? అటూ:"

"ఏమిటదీ?"

"ఎన్నిసార్లు చెప్పినా ఆ చెవుల్లో వేసింది బుర్రకెక్కడు! కనీసం కళ్ళతో చూసినవాన్నయినా మనసుకు పట్టించుకోకపోతే నేనేం చేసేదీ?"

"ఆ చెప్పేదేదో సూటిగా చెప్పవుగదా! ఇదేసీతోవచ్చిన చిక్కు"

"ఆ ఎదురుఇంటి అరుగుమీద కుర్చీ వేసుకుని కూర్చున్న ఆ నల్లకళ్ళజోడు పెద్దమనిషిని గమనించండీ"

"ఏమిటా మనిషి వ్యవహారమూ?"

"మూడు రోజులనించీ ఇదే వరస!"

"ఏమిటా వరసా?"

"పనిగట్టుకుని ఎదురుగా కూర్చుని అదే పనిగా చూస్తూవుంటాడు" దేబిమొహం పెట్టుకుని 'న్యూసెన్స్.' 'చూస్తే ఏం పోయిందీ?' 'ఏంపోయిందీ?' 'అదేగా నేననేదీ' 'హోల్డాన్' అంతేగాదు వాడు నవ్వుతాడు చేతులు చూపుతాడు. పిచ్చి చేష్టలు చేస్తాడు. ఇవి సంసార్ల కొంపలనుకుంటాడో, సాని కొంపలనుకుంటున్నాడో అర్థంకాదు. ఎవరయినా చూస్తారేమోనన్న భయంతోనూ, సిగ్గుతోనూ చితికిపోతున్నాను నేను'

"ఎవరూ చూడకపోతే ఫరవాలేదన్నమాట."

"ఆ వంకర మాటలు రానీయకండి. అది మర్యాద కాదు"

"చిత్తం. అలగే."

"అయితే-ఎంతచెప్పినా నాగోలనాదేగాని మీకు చీమ కుట్టినట్టుకూడా లేదన్నమాటా!"

"ఏంచెయ్యమంటావు నన్నూ?"

తిన్నగా వెళ్ళి చొక్కా పట్టుకుని అడగండి. ఏమిటీ దుర్మార్గమా అని ప్రశ్నించండి. మొహం వాచేటట్టు చీవాట్లేసి ఆ మనిషికి బుద్ధి చెప్పండి నలుగురి ఎదుటపెట్టి వాడి దుర్మార్గాన్ని వుతికి ఆరేయండి."

"అలా అల్లరయితే ఎవరికి నష్టమూ?

"అయితే ఏం చేస్తానంటారూ? ఈ దరిద్రాన్ని ఇలాగే భరిస్తూ నన్ను వాడి దుర్మార్గానికి తల వంచమంటారా? ఏంమనుషులండి బాబూ? ఆడదాని కష్టసుఖాల్నీ, మంచి చెడ్డల్నీ పట్టించుకోని మగాళ్ళు ఏం మగవాళ్ళండీ బాబూ?"

"..........."

"అయితే ఇది ఇక ఇంతేనంటారు?!"

"వాడి గురించి పట్టించుకోకుండా తలవంచుకుని నీ మానాన నువ్వు వుండలేవా రమణీ?



ఆడదాన్ని ఒక కట్టుబాటులో, వుంచమన్నారు పెద్దలు. బట్టలు సర్దుకో పుట్టింటికి వెళ్ళిపోదువుగాని ఇక విన్ను క్షమించేదిలేదు!"

"ఓహోహో!"

"ఇదేమిటీ?"

"ఇప్పటికిగాని మీ మగబుద్ధి బయటపడ లేదుగదా అని ఆశ్చర్యపడుతున్నాను లేండి!"

"అంటే?"

" ఆ మధ్యన తమరుగప్పాలు కొట్టారు గుర్తులేదా? సంస్కారం పెంపొంచుకున్న ఈనాటి మగవాడు, రా ము డు సీతవిలాగ, స్త్రీని అనుమానించే ఆస్కారంలేదనీ, అందువలన రామాయణం అవుట్ డేటెడ్ అయిపోయిందనీ, కాదని నేనన్నాను. పందెం కాశారు. ఋజువు చేస్తే నాకు పట్టుచీర కొనిస్తానన్నారు తమరూ గుర్తుతెచ్చుకోండి."

"లేను."

"ఎందువలన?"

"వాడు పరమ దుర్మార్గుడు. అలాగే వూరుకుంటే తెగించి వా డు ముందడుగు వేసినా వెయ్యొచ్చు! వాడి షోకులూ వాడూనూ చెదరని క్రాపు, మడత నలగని బట్టలూ! వాడికి బుద్ధిలేకపోతే పోయింది. ఆ ఇంటాయన సత్యంగారి జ్ఞానం ఏమయిందీ? పైగా ఆయన మీ ఫ్రండుకూడానేమో?

"ఓహో!"

"ఏమిటానవ్వు?"

" నవ్వకేంచెయ్యనూ?" పుట్టు గ్రుడ్డి వాడయి, ఆ గుడ్డికళ్ళని కళ్ళజోడుతో దాచుకుంటున్న ఆ కుర్రాడు, సత్యం బావమరిదికి— ఎంతో దుర్మార్గాన్ని ఆపాదించిన నీ చమత్కారానికి నవ్వకుండా ఎలావుండనూ? దుర్మార్గం అతనిది కాదు. నీ మనసుదే. అం దు కే



"అయితే ఏమిటంటావూ?"

"ఆ కుర్రాడు గుడ్డివాడని సత్యంగారి భార్య నాకూ చెప్పింది. అంతా తె లి సే ఈ కథ కల్పించి నేను చెప్పాను. ఎంతో తెలివిగా విషయాన్ని నరుక్కువచ్చిన తమరు, నా మీద అనుమానం పెంచుకుని దుర్మార్గంగా న న్ను పుట్టింటికి పంపటానికి సిద్ధమయ్యారు. ఈ మగబుద్ధి ఇంతే సుమండీ! యుగాలు గడిచినా మార్పే లేదు."

"ఆఁ!"

"మీ బుద్ధులు ఇక మారవుగాక మారవు. ఇటువంటి బుద్ధులుగల మీవంటి ప్రబుద్ధులతో బ్రతుకులు వెళ్ళదీయక తప్పదని స్త్రీ జాతికి దేవుడు శా ప ం ఇచ్చాడు. తప్పేదేంవుంది! కనుక లేవండి. వె ళ్ళి పట్టుచీర కొనుక్కువద్దాము." ✻